Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 155
సంచిక : 273
పేజీలు : 2

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఆదివారం, జూన్ 14, 2026

## మానవతా దృక్పథంతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**టి మీడియా, జూన్ 13,చిట్యాల:** తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబం అయినా కడారి లింగయ్య యాదవ్ మనవడు జాల శివచరణ్, మనవరాలు సాయిరాణి పరిస్థితిని తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించారు. శనివారం ఈ విషయాన్ని చిట్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆ కుటుంబానికి అండగా నిలిచారు.విద్యాభ్యాసం కొనసాగించేందుకు సాయిరాణికి ప్రైవేట్ కళాశాలలో సీటు ఇప్పించడంతో పాటు, కుటుంబ సభ్యులకు రూ.50,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటానని, అనాథలుగా మారిన పిల్లల భవిష్యత్తు కోసం తన తరఫున అవసరమైన సహాయం అందిస్తానని అన్నారు. మంత్రి చూపిన ఉదారత, మానవత్వానికి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.




## అలంకారప్రాయంగా ఈ టెండర్ హాల్

### తఖ్ పట్టి కేంద్రంలో వ్యాపారుల టెండర్లు

**టి మీడియా, జూన్ 13, కేసముద్రం:** కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో ఈ నామ్ విధానంలో రైతులు తెచ్చిన వ్యవసాయ ఉత్పత్తులకు ఆన్లైన్ ఈ టెండర్ విధానములో కొనుగోలు చేయాల్సిన వ్యాపారులకు ఏర్పాటుచేసిన ఈ టెండర్ హాల్ అలంకారప్రాయంగా మారింది. దీనితో వ్యాపారులు కేసముద్రం మార్కెట్ యార్డులో ఉన్న కంప్యూటర్ తఖ్ పట్టి కేంద్రంలో టెండర్లు వేస్తున్నారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో జాతీయ ఎలక్ట్రానిక్ మార్కెటింగ్ విధానం ఈనామ్ చాలా ఏళ్లుగా అమలు చేస్తున్నారు.పూర్తిగా ఆన్లైన్ విధానం, ఎలక్ట్రానిక్ పద్ధతిలో రైతుల నుండి వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు మొదలుకొని చెల్లింపుల వరకు పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించడం జరుగుతోంది. విశిష్టమైన సేవలకు ప్రధాని నరేంద్ర మోడీ చేతులమీదుగా కేసముద్రం మార్కెట్ జాతీయస్థాయిలో 'ఎక్సలెన్సీ' అవార్డు కూడా పొందింది. అయితే ఇటీవల వ్యాపారులకు సంబంధించిన ఈ టెండర్ హాల్ ను మార్క్ఫెడ్ మక్కల కొనుగోళ్లలో టోకెన్లు జారీ చేయడానికి ఇచ్చారు.మొక్కల కొనుగోలు పూర్తి చేసినప్పటికీ, ఈ టెండర్ హాలును తిరిగి వ్యాపారులకు అందుబాటులోకి తేలేదని, దీనితో తాత్కాలికంగా కంప్యూటర్ తఖ్ పట్టి కేంద్రంలో ఉన్న మూడు కంప్యూటర్ల ద్వారా షిఫ్టులవారీగా వ్యాపారులు టెండర్లు వేయాల్సిన పరిస్థితి ఎదురైందని చెబుతున్నారు. కొందరు వ్యాపారులు తమ వ్యాపార కేంద్రాల నుండి టెండర్లు వేస్తుండగా, మరికొందరు మార్కెట్లోనే టెండర్లు వేస్తున్నారు.కంప్యూటర్ తఖ్ పట్టి కేంద్రంలో క్యాబిన్లు లేకపోవడంతో వ్యాపారులు టెండర్ రేట్లు ఇతరులు కూడా చూసే పరిస్థితి నెలకొంది.

2లో




# రోడ్డు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం

### -ఇళ్ల ముందే గుంతలు..
### -నరకం చూస్తున్న గ్రామస్తులు

**టీ మీడియా, జూన్ 13, ముదిగొండ** :ముదిగొండ నుండి న్యూ లక్ష్మీపురం – సువర్ణాపురం వరకు జరుగుతున్న రహదారి విస్తరణ పనుల్లో కాంట్రాక్టర్ల ఘోర నిర్లక్ష్యం వల్ల స్థానిక ప్రజలు, ఇళ్ల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకుండా, ప్రధాన రహదారి పక్కన ఉన్న ఇళ్లకు సరిగ్గా ఎదురుగానే పెద్ద పెద్ద గుంతలు తవ్వి కాంట్రాక్టర్లు వదిలేశారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో, కురుస్తున్న వర్షాలకు ఈ గుంతలన్నీ నీటితో నిండిపోయి చెరువులను తలపిస్తున్నాయి. దీనివల్ల రోడ్డు పక్కన ఇళ్లు ఉన్న బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతల్లో నీరు నిలిచిపోవడం వల్ల దోమలు విపరీతంగా ప్రబలి, డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా, ఇళ్ల ముందే నీటితో నిండిన గుంతలు ఉండటం వల్ల చిన్న పిల్లలు, వృద్ధులు బయట అడుగు పెట్టాలన్నా, వాహనదారులు రాకపోకలు సాగించాలన్నా ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకోవాల్సి వస్తోందని బాధితులు తెలిపారు. ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని రాత్రి వేళల్లో నిద్ర కూడా కరువైందని వారు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత రోడ్లు డ భవనాల శాఖ అధికారులు, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. వర్షపు నీరు నిలవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి, గుంతలను వెంటనే పూడ్చి వేయాలని, లేనిపక్షంలో గ్రామస్తులందరితో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బ ా ది . త ం ల ం హెచ్చరించారు.



### బెటర్మెంట్ లో సత్తా చాటిన ఆర్జే సి విద్యార్థులు.

**టి మీడియా, జూన్ 13, ఖమ్మం** :ఇంటర్మీడియట్ బెటర్మెంట్ ఫలితాల్లో ఖమ్మం ఆర్జేసి జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు.సీహెచ్.త్రిష జూనియర్ ఇంటర్మీడియట్ బైపిసిలో 433/440 మార్కులు సాధించగా సి హెచ్.సాహితీ ఇంటర్మీడియట్ జూనియర్ బైపిసి లో 424/440మార్కులు సాధించింది.కాగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ లో మరిన్నివిజయాలుసాధించాలనిఆకాంక్షించారు .తమ కళాశాలలో విద్య తో పాటు విద్యార్థులు ఆసక్తి కనబరిచే రంగాల్లో కూడా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారుఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీ పతి,ఇన్చార్జి టి.ఉపేందర్ పాల్గొన్నారు.

# ఇసుక మాఫియాపై పోలీసుల ఉక్కుపాదం

### అక్రమ రవాణాకు
### పాల్పడుతున్న ముగ్గురి అరెస్టు

**టీ మీడియా,జూన్13,వైరా :** అక్రమ ఇసుక రవాణా, విక్రయాల ద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఇసుక మాఫియాపై వైరా పోలీసులు మరోసారి ఉక్కుపాదం మోపారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తెలంగాణకు తరలిస్తున్న ముఠాను శుక్రవారం పట్టుకుని ముగ్గురిని అరెస్టు చేశారు. ఇసుక రవాణాకు వినియోగిస్తున్న లారీతో పాటు ఎస్కార్ట్ వాహనం, టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్నారు. వైరా పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్వహించిన వాహన తనిఖీల్లో ఈ వ్యవహారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం దొనబండ రీచ్ నుంచి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు, మైనింగ్ పర్మిట్లు, ట్రాన్స్‌పోర్ట్ చలానాలు, ఈ–వే బిల్లులు లేకుండా సుమారు 25 టన్నుల ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు.



**ముగ్గురి అరెస్టు**

ఈ కేసులో ఖమ్మంకు చెందిన చల్లమల్ల వెంకటేశ్వరరావు, ఆయన కుమారుడు చలమల సుమంత్‌కుమార్, లారీ డ్రైవర్ కొండేటి ఉపేందర్‌లను పోలీసులు అరెస్టు చేశారు. అక్రమ రవాణాకు వినియోగించిన అశోక్ లేలాండ్ లారీ, ఎస్కార్ట్ వాహనంగా ఉపయోగించిన మహీంద్రా థార్, విక్రయాల కోసం సిద్ధంగా ఉంచిన టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో నిందితులు ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ ధరకు ఇసుకను కొనుగోలు చేసి ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమ లాభాలు ఆర్జిస్తున్నట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.

**నేర చరిత్ర వెలుగులోకి**

నిందితుల నేర చరిత్రను పరిశీలించగా పలు ఆసక్తికర అంశాలు వెలుగుచూశాయి. చల్లమల్ల సుమంత్‌కుమార్‌పై ఇప్పటికే 12 క్రిమినల్ కేసులు నమోదైనట్లు గుర్తించారు. వీటిలో పలు కేసుల్లో శిక్షలు కూడా పడినట్లు దర్యాప్తులో తేలింది. అలాగే చల్లమల్ల వెంకటేశ్వరరావుపై ప్రస్తుతం నమోదైన కేసుతో కలిపి మొత్తం నాలుగు కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. గతంలో కూడా అక్రమ ఇసుక రవాణా, దొంగతనం, మోసం వంటి నేరాల్లో వీరి ప్రమేయం ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. అలవాటుగా నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులపై హిస్టరీ షీట్లు ప్రారంభించడం, నిరంతర నిఘా ఏర్పాటు చేయడం, అవసరమైతే రౌడీ షీట్లు తెరవడం వంటి చర్యలు చేపడతామని వైరా పోలీసులు స్పష్టం చేశారు.




## సాయిని మధుసూదన్ రావుకు ఉత్తమ రైతు అవార్డు

**టీ మీడియా, జూన్13, రుద్రంపూర్**: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఆదర్శ రైతు సాయిని మధుసూదన్ రావుకు ఉత్తమ రైతు అవార్డు లభించింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 62వ విశ్వవిద్యాలయ ఫౌండేషన్ డే సందర్భంగా ఈ అవార్డును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. సాయిని మధుసూదన్ రావు రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించే "రైతులకు నేస్తం" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంతో పాటు, వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేయనున్న కొత్త వంగడాలు, చిరుధాన్య పంటల సాగు విధానాలు, నూతన వ్యవసాయ సాంకేతికతలను తన పొలంలో అమలు చేస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారని కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ టి. భరత్ తెలిపారు. వ్యవసాయ రంగంలో ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించడం జిల్లాకు గర్వకారణమని పలువురు రైతులు, వ్యవసాయ అధికారులు పేర్కొంటూ అభినందనలు తెలిపారు.



## అటవీ చెక్ పోస్ట్ విధులు మరిచిన సిబ్బంది

### విధుల సమయంలో సిబ్బంది గాఢనిద్ర

**టీ మీడియా, జూన్13, బూర్గంపహాడ్ :** అటవీ శాఖ సిబ్బంది విధులను గాలికి వదిలి పట్టపగలే నిద్రకు ఉపక్రమించిన సంఘటన బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ అటవీ చెక్‌పోస్టులో శనివారం చోటుచేసుకుంది. మోరంపల్లిబంజర్‌లో అటవీ తనిఖీ కేంద్రంలో పని చేస్తున్న గార్డు పట్టపగలే నిద్ర పోవడంతో ఈ విషయం కాస్తా బహిర్గతమైంది. చెక్‌పోస్టు పర్యవేక్షణ బాధ్యత చూడాల్సిన ఎఫ్‌బీఓ అక్కడ లేకపోవడంతో కింది స్థాయి సిబ్బంది గార్డును ఉంచి వెళ్లడంతో ఆ వ్యక్తి విధుల సమయంలో నిద్రపోతూ ఆ శాఖ పనితీరును చాటి చెప్పాడు. నిత్యం వందలాది వాహనాలు ఈ చెక్‌పోస్టు మీదుగా వెళ్తున్నా సిబ్బంది సకాలంలో వాటిని తనిఖీ చేయడం లేదనే వాదనలూ లేకపోలేదు. ఇక్కడ పని చేస్తున్న అటవీ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పనితీరు చెక్‌పోస్ట్ తనిఖీలో సరిగా లేదనే వాదనలూ లేకపోలేదు. గార్డు 24 గంటలూ విధులు నిర్వహించాల్సి ఉండగా ఇలా పట్టపగలు నిద్ర పోతున్నాడంటే దానికి ఆటవీశాఖ అధికారుల పర్యవేక్షణ లేమి కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని పలువురు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ ఉన్నతాధికారులు చెక్‌పోస్టు విధుల విషయంలో ఇక్కడి సిబ్బంది పనితీరును ఆరాతీసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

## సామ్యాతండాలో ఘనంగా

## గ్రామదేవతల బోనాల వేడుకలు

**టీ మీడియా,జూన్13,సింగరేణి(కారేపల్లి):** మండలంలోని సామ్యాతండాలో గ్రామదేవతలైన బొడ్రాయి,ముత్యాలమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్ఠాపన జరిగి ఏడాది పూర్తయిన సందర్భంగా శనివారం వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ చైర్మన్ దారావత్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి గ్రామదేవతలకు సమర్పించారు.డప్పు చప్పుళ్లు,భక్తి గీతాల నడుమ జరిగిన బోనాల ఊరేగింపు భక్తిశ్రద్ధలతో సాగింది.కార్యక్రమంలో భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హిరాలాల్,ఉపసర్పంచ్ గుగులోత్ భీక్కులాల్ పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామదేవతల ఆశీస్సులతో గ్రామంలో సుఖశాంతులు,ఆయురారోగ్యాలు నెలకొనాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుగులోత్ భీముడు నాయక్,బానోతు రాందాస్,భూక్య రామచందర్,లావుడియా ఈర్యా నాయక్,రాజేష్,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు అరెస్ట్

### సిఐ ముత్యం రమేష్




**టీ మీడియా, జూన్13, ములుగు బ్యూరో**: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని రామచంద్రపురం జార కాలని సమీపంలో జామయిల్ తోట లో కొందరు వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు స్థానిక ఎస్సై కె తిరుపతి రావు, పోలీస్ సిబ్బంది, క్లూస్ టీం, పంచులకు సమాచారం వివరించారు. జారకాలనీ దాటిన తర్వాత జామయిల్ తోట లో వారి కోసం వేచి చూస్తున్న సమయంలో సాయంత్రం 6:00 గంటల సమయంలో ముగ్గురు వ్యక్తులు ఆటో ఇద్దరు , ద్విచక్ర వాహనం పై ఒక్కరు వచ్చి అనుమానస్పదంగా కనిపించారు.వారిని అపుటకు ప్రయత్నించి అపి ఆటోలో వున్న ఇద్దరిని, ద్విచక్ర వాహనం పై ఉన్న ఒక వ్యక్తిని విచారించారు. వారి పేర్లు మంచర్ల అనిల్ కుమార్ తండ్రి వెంకటేశ్వర్లు, వయసు( 35) కులం,బెస్త గ్రామం సుందరయ్య కాలనీ విరభద్రవరం గ్రామ పంచాయతీ, వెంకటాపురం మండలం, కురసం సంతోష్ తండ్రి నాగేశ్వరావు, కులం ఎస్టీ, వయసు (32),వృత్తి ప్రయివేట్ జాబ్, గ్రామం రామచంద్రపురం, వెంకటాపురం మండలం, ఉయిక సురేష్ తండ్రి బాబురావు, కులం ఎస్టీ, వృత్తి ప్రయివేట్ జాబ్,గ్రామం రామచంద్రపురం, వెంకటాపురం మండలం, అని తెలిపారు. వారిని ఎస్సై కె తిరుపతి రావు, పోలీస్ సిబ్బంది, పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి ఐదుగురు వ్యక్తులను అదుపులో కి తీసుకున్నారు. వారి వద్ద 25గ్రాముల గంజాయి, దాని విలువ సుమారు 1150/-రూపాయలు ఉంటుందని తెలిపారు. వారిని స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించామని తెలిపారు.



## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

**టీ మీడియా,జూన్13,సింగరేణి(కారేపల్లి):**మండలంలోని సింగరేణి గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దచెరువులో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ),ఉపసర్పంచ్ పెద్దమ్మ భాగ్యమ్మ ఆధ్వర్యంలో శనివారం మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఉపాధి పనుల వద్దకు వెళ్లిన గ్రామపంచాయతీ పాలకవర్గం కూలీలకు టెంట్ సౌకర్యం కల్పించడంతో పాటు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మజ్జిగ అందజేసింది.సర్పంచ్ టోనీ మాట్లాడుతూ,వేసవికాలంలో వ్యవసాయ పనులు లేని సమయంలో ఉపాధి హామీ పథకం పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. ఉపాధి కార్డులు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి పనులకు హాజరై పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఎండలో శ్రమిస్తున్న ఉపాధి కూలీలకు దాతలు ముందుకు వచ్చి వివిధ రూపాల్లో సహాయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం నాయకులు తురక రాంబాబు,పెద్దమ్మ సత్యనారాయణ,తురక రవికుమార్,మేకల కుమార్ యాదవ్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెరువులను. సర్వే చేయాలి.... హద్దులు తేల్చాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ



**టి మీడియా, జూన్ 13, సత్తుపల్లి:** వేశ్యకాంతల చెరువు తామర చెరువు అదేవిధంగా బేతిపల్లి చెరువు భూములు ఆక్రమణకు గురయ్యాయని ఈ చెరువులన్నింటినీ సర్వే నిర్వహించి వాటి హద్దులు తేల్చాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు సత్తుపల్లిలో ఐబి ఈ ఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఈ ఈ కార్యాలయం ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డికి వింత పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా దండు ఆదినారాయణ మాట్లాడుతూ వేశ్యకాంతుల చెరువు తామర చెరువు బేతపల్లి చెరువు ఇంకా ఎన్టీఆర్ కెనాల్ ప్రభుత్వం కొనుగోలు చేసిన భూములు భరణిపాడు వరకు ఆక్రమణలకు గురయ్యాయని అట్టి భూములు తీసి పేదలకు పంపిణీ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు వీటితోపాటు కాకర్లపల్లి రేజర్ల సత్యనారాయణపురం గంగారం చెరువు శిఖం భూములు అన్యక్రాంతమయ్యాయని వీటిని వెంటనే సర్వే చేసి హద్దులు నిర్ణయించి మిగులు భూములు పేదలకు పంచాలని వీటితోపాటు బేతుపల్లి చెరువు కళంగి భూమి 7:30 ఎకరాలు ఉండగా దానిని కొందరు ఆక్రమించి పట్టా పాస్బుక్కులు పొందారని వాటిని కూడా సర్వే చేయాలనీ ఆయనడిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కోలేట్ వెంకటేశ్వరరావు సిపిఐ నాయకులు తాటి రాజులు కృష్ణ వెంకటేశ్వరరావు జిల్లా కౌన్సిల్ సభ్యురాలు రంజాన్ బి రత్న రాజమ్మ వెంకటమ్మ భద్రమ్మ రాంబాబు, చెన్నారావు వెంకన్న ప్రసాదు దుర్గ తదితరులు పాల్గొన్నారు.

### అలంకారప్రాయంగా ఈ టెండర్ హాల్

దీనితో రహస్య టెండర్లకు అర్థం మారిపోతుందని చెబుతున్నారు. వ్యాపారులు టెండర్ వేస్తున్న సమయంలో అక్కడ ఇతర కార్యకలాపాలకు ఆటంకం కలుగుతోంది.దీనికి తోడు కంప్యూటర్ తఖ్ పట్టి కేంద్రంలో బ్యాటరీలు సరిగా పనిచేయకపోవడంతో, విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడినప్పుడు కంప్యూటర్లు పనిచేయడం లేదని, ఫలితంగా బ్యాకప్ లేకపోవడం వల్ల మళ్లీ మొదటినుంచి టెండర్ల ప్రక్రియ చేపట్టాల్సిన పరిస్థితి తరచుగా ఏర్పడుతోందని చెబుతున్నారు. దీనితో వ్యాపారులకు అసౌకర్యంగా మారిందని, వెంటనే ఈ టెండర్ హాలును అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.

## న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్న సీఆర్‌పీలు

### -రాష్ట్ర అధ్యక్షుడు పాడ్య నాగేశ్వరరావు



**టి మీడియా, జూన్ 13, దమ్మపేట:** సమగ్ర శిక్షలో గత 13 సంవత్సరాలుగా సీఆర్‌పీల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సీఆర్‌పీ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పాడ్య నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనేక విద్యా సంవత్సరాలు గడిచినా మా సీఆర్‌పీల సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. ప్రభుత్వాలు మారినా తమ కష్టాలు మారలేదని పేర్కొన్నారు. ఎన్నో ఆశలతో ఉద్యోగంలో చేరిన సీఆర్‌పీలు ప్రతి ఏడాది నిరాశకు గురవుతున్నారని తెలిపారు.బీఈడీ, టెట్ వంటి అర్హతలు కలిగి ఉన్నప్పటికీ, ఉపాధ్యాయుల స్థాయిలో కాకుండా కంప్యూటర్ నిర్వహణతో పాటు వివిధ పరిపాలనా పనులు చేస్తూ అధిక బాధ్యతలు నిర్వహిస్తున్నామన్నారు. శ్రమకు తగిన వేతనం, ఉద్యోగ భద్రత లభించడం లేదని వాపోయారు. తమ సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేకపోయిందన్నారు. సమాన పనికి సమాన వేతనం సూత్రాన్ని అమలు చేసి సీఆర్‌పీలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విద్యా సంవత్సరంలోనైనా తమ సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో న్యాయబద్ధమైన హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ న్యాయ పోరాటానికి రాష్ట్రము లోని సీఆర్‌పీలు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఐదు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**టి మీడియా, జూన్ 13,సూర్యాపేట :** రాబోయే ఐదు రోజుల పాటు సూర్యాపేట జిల్లాలో వర్షాలు, పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శనివారం ప్రకటనలో తెలిపారు. జిల్లాల్లో భారీ వర్షాలు, బలమైన ఈదురు గాలులతో కూడిన ఉరుములు, మెరుపులు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు .గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడవచ్చని పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు ఉరుములు వస్తున్నప్పుడు చెట్ల కింద, విద్యుత్ స్తంభాల కింద ఉండొద్దని సూచించారు. శిథిలావస్థ ఇళ్లలో ఉండేవారు వీలైతే పక్కా భవనాలలో ఆశ్రయం పొందాలన్నారు. వర్షం పడే సమయంలో అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దన్నారు. అధికారులందరూ క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితిని సమీక్షించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు.

## బెటర్మెంట్ లో సత్తా చాటిన ఆర్జేసి విద్యార్థులు



**టి మీడియా, జూన్ 13, ఖమ్మం** :ఇంటర్మీడియట్ బెటర్మెంట్ ఫలితాల్లో ఖమ్మం ఆర్జేసి జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు.సీహెచ్.త్రిష జూనియర్ ఇంటర్మీడియట్ బైపిసిలో 433/440 మార్కులు సాధించగా సి హెచ్.సాహితీ ఇంటర్మీడియట్ జూనియర్ బైపిసి లో 424/440మార్కులు సాధించింది.కాగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీ పతి,ఇన్చార్జి టి.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.